ఇప్పుడున్న విష(మ)జ్వరాల ప్రభావం బారిన పడకుండా సకలజనుల శ్రేయస్సు కోరి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారు తెలియజేసిన మహత్తరములైన మార్గములు ఇవి. వీటిని ఉపదేశంగా గ్రహించి మనందరం జపం చేసుకుందాం. మనతో పాటుగా విశ్వమంతా  క్షేమంగా ఉండాలని ప్రార్థిద్దాం.

# గురుదేవుల అమృతవచనములు

సర్వే సంతు నిరామయాః । మా కశ్చిద్ దుఃఖభాగ్ భవేత్ ॥
అందరూ ఆరోగ్యంగా వుండాలి. ఏ ఒక్కరూ దుఃఖంగా వుండకూడదు.

అమ్మవారి అనుగ్రహంతో ఎవ్వరూ భయపడవలసిన పరిస్థితి లేదు. అందరికీ శుభంగా వుంటుంది.  అయితే వైద్యం చెప్పిన నియమాలను, పద్ధతులను, జాగ్రత్తలను పాటిస్తూనే ఈశ్వరానుగ్రహం కోసం కొన్ని రకాల శాస్త్రోక్తమైన ప్రక్రియలు మనం చేపట్టవచ్చును. ( వాటిని ఈ క్రింద వివరించడమైనది. తెలుసుకుని పాటించగలరు )

ॐ

1. **శ్రీ అచ్యుతాయ నమః**

**శ్రీ అనంతాయ నమః**

**శ్రీ గోవిందాయ నమః**

వీటిని మూడింటినీ కలిపి జపం చెయ్యండి. దేవుని ముందు కూర్చుని కొంతసేపు చేసినా తరువాత సమయమంతా మనస్సులో నిరంతరం మననం చేసుకొనవచ్చును. ఇది నామత్రయ-మహామంత్రము. "సమస్త-దుస్తర-వ్యాధి-సంఘ-ధ్వంసపటీయసే అచ్యుతానంతగోవిందనామ్నే ధామ్నే నమో నమః" అని మంత్రశాస్త్రము తెలియచేస్తోంది. ఈ మూడు నామములను ప్రధానంగా జపం చేసుకోవచ్చును.

2. ఈ మంత్రములతో పాటు **ఆదిత్యహృదయం** బాగా పారాయణ చెయ్యండి. దీనిని ముమ్మార్లు పారాయణ చెయ్యడం మంచిది. "ఏతత్ త్రిగుణితం జప్త్వా" అంటారు అగస్త్యుల వారు. ఆదివారం వచ్చినప్పుడు ఇంకా ఎక్కువ చెయ్యవచ్చు. సామూహికంగా చెయ్యాలన్న నియమం లేదు. ఎవరికి వారు వారి ఇంట్లో చేసుకోవచ్చు.

3. **శ్రీమాత్రే నమః సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ శ్రీమాత్రే నమః**

పైన తెలిపిన విధంగా సంపుటీకరణంగా జపం చేసుకోవచ్చు. ( ఇది అమ్మవారి ప్రధానమైన రోగహరమంత్రము. దీనిని రోజులో ఎన్నిమార్లు చెయ్యగలిగితే అంత ఫలితము ఉంటుంది. )

4. అదే విధంగా శ్రీరామ నామాన్ని వీలైనంత జపం చెయ్యండి.

( **శ్రీరామ / శ్రీరామ రామ రామ / శ్రీరామ జయ రామ జయ జయ రామ** )

5. **హనుమాన్ చాలీసా** కూడా పారాయణ చెయ్యండి. ఇది కూడా ప్రధానమైనదే.

6. అదే విధంగా వీలైనవారు **చండీసప్తశతి** పారాయణ కూడా చెయ్యవచ్చును ( ఇచ్చట **దుర్గాసప్తశ్లోకీ** జత చెయ్యడమైనది. నిత్యపారాయణలో భాగంగా చేసుకోవటానికి ఇవ్వడమైనది. )

7. అదే విధంగా వీలైనవారు **రుద్రపారాయణ** కూడా చెయ్యవచ్చును. నమకము, చమకము సస్వరంగా రాని వారు రుద్రనమకస్తోత్రమును పారాయణ చెయ్యవచ్చును. (చండీసప్తశతిని, రుద్రనమకాన్ని ప్రతిరోజూ పారాయణ చెయ్యలేకపోయినా వీలైనప్పుడు చెయ్యవచ్చు.)

8. ఇంకా ఓపిక వున్నవారు / సమయం వున్నవారు "చండీయాగము లేదా రుద్రయాగము" ను ప్రపంచ వ్యాప్తముగా వున్న ఆధివ్యాధికారకములైన విషజ్వరాలు తొలగాలని, రోగహరణార్థం చెయ్యవచ్చును.

[ ప్రతి ఒక్కరూ రోజువారి పారాయణ కొరకు సంకల్పముతో సహా అంతటని ఒక చోట చేర్చి ఇక్కడ ఇవ్వడమైనది. మన శ్రేయస్సు కొరకు, సకల మానవాళి క్షేమం కొరకు శాస్త్రములు నిర్దేశించిన మార్గములో మనం సాధన చేద్దాము. దైవానుగ్రహమును పొందుదాము. ]

# సంకల్పము

మమ ఉపాత్త సమస్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమే పాదే .....ద్వీపే, ......వర్షే .......ఖండే , అస్మిన్ వర్తమాన– వ్యావహారిక–చాంద్రమానేన ............. నామసంవత్సరే ........అయనే ........ఋతౌ ...........మాసే .......పక్షే ..........తిథౌ ........... వాసరయుక్తాయాం శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవం గుణవిశేషణ–విశిష్టాయాం శుభతిథౌ **అస్మిన్ దేశే సకలరోగ–ప్రశమనార్థం, విషూచికాది–విషమ–విషరోగ–నిర్మూలనార్థం** శ్రీదుర్గాహనుమదాదిత్యస్తోత్రాణాం పారాయణం కరిష్యే ।

1. **కనీసం108 మార్లు "అచ్యుత–అనంత–గోవింద" నామముల జపము**
2. **కనీసం108 మార్లు "రామ నామ మంత్ర" జపము**
3. **ఆదిత్యహృదయము – 3 సార్లు**
4. **హనుమాన్ చాలీసా – ఒకసారి**
5. **దుర్గాసప్తశ్లోకీ – ఒకసారి**
6. **"శ్రీమాత్రే నమః – సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ – శ్రీమాత్రే నమః" సంపుటీకరణముతో జపము**

ఇవి పూర్తియైన తరువాత సమయమున్నవారు చండీసప్తశతి, రుద్రనమకం ( లేక రుద్రనమకస్తోత్రము ) పారాయణ చెయ్యవచ్చును.

✡✡✡ ॐ ✡✡✡

# ఆదిత్యహృదయము

## ధ్యానమ్

నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి–స్థితి–నాశ–హేతవే ।
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి–నారాయణ–శంకరాత్మనే ॥

తతో యుద్ధపరిశ్రాంతం సమరే చింతయా స్థితమ్ ।
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితమ్ ॥ 1

దైవతైశ్చ సమాగమ్య ద్రష్టుమభ్యాగతో రణమ్ ।
ఉపగమ్యాబ్రవీద్ రామమగస్త్యో భగవాన్ ఋషిః ॥ 2

రామ రామ మహాబాహో శృణు గుహ్యం సనాతనమ్ ।
యేన సర్వానరీన్ వత్స సమరే విజయిష్యసి ॥ 3

ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్ ।
జయావహం జపేన్నిత్యమక్షయ్యం పరమం శివమ్ ॥ 4

సర్వమంగలమాంగల్యం సర్వపాపప్రణాశనమ్ ।
చింతాశోకప్రశమనమాయుర్వర్ధనముత్తమమ్ ॥ 5

రశ్మిమంతం సముద్యంతం దేవాసురనమస్కృతమ్ ।
పూజయస్వ వివస్వంతం భాస్కరం భువనేశ్వరమ్ ॥ 6

సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః ।
ఏష దేవాసురగణాన్ లోకాన్ పాతి గభస్తిభిః ॥ 7

ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివః స్కందః ప్రజాపతిః ।
మహేంద్రో ధనదః కాలో యమః సోమోహ్యపాంపతిః ॥ 8

పితరో వసవః సాధ్యా హ్యశ్వినౌ మరుతో మనుః ।
వాయుర్వహ్నిః ప్రజాః ప్రాణ (ప్రజాప్రాణ) ఋతుకర్తా ప్రభాకరః ॥ 9

ఆదిత్యః సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్ ।
సువర్ణసదృశో భానుః స్వర్ణరేతా దివాకరః ॥ 10

హరిదశ్వః సహస్రార్చిః సప్తసప్తిర్మరీచిమాన్ ।
తిమిరోన్మథనః శంభుస్త్వష్టా మార్తాండ అంశుమాన్ ॥ 11

హిరణ్యగర్భః శిశిరస్తపనోఽహస్కరో రవిః ।
అగ్నిగర్భోఽదితేః పుత్రః శంఖః శిశిరనాశనః ॥ 12

వ్యోమనాథస్తమోభేదీ ఋగ్యజుస్సామపారగః ।
ఘనవృష్టిరపాంమిత్రో వింధ్యవీథీప్లవంగమః ॥ 13

ఆతపీ మండలీ మృత్యుః పింగలః సర్వతాపనః ।
కవిర్విశ్వో మహాతేజా రక్తః సర్వభవోద్భవః ॥ 14

నక్షత్రగ్రహతారాణామధిపో విశ్వభావనః ।
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మన్ నమోఽస్తు తే ॥ 15

నమః పూర్వాయ గిరయే పశ్చిమాయాద్రయే నమః ।
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః ॥ 16

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః ।
నమో నమః సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః ॥ 17

నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః ।
నమః పద్మప్రబోధాయ ప్రచండాయ నమో నమః ॥ 18

బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్యవర్చసే ।
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః ॥ 19

తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే ।
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః ॥ 20

తప్తచామీకరాభాయ వహ్నయే విశ్వకర్మణే ।
నమస్తమోభినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే ॥ 21

నాశయత్యేష వై భూతం తదేవ సృజతి ప్రభుః ।
పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః ॥ 22

ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః ।
ఏష చైవాగ్నిహోత్రం చ ఫలం చైవాగ్నిహోత్రిణామ్ ॥ 23

వేదాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవ చ ।
యాని కృత్యాని లోకేషు సర్వ ఏష రవిః ప్రభుః ॥ 24

**ఫలశ్రుతిః**

ఏనమాపత్సు కృచ్ఛ్రేషు కాంతారేషు భయేషు చ ।
కీర్తయన్ పురుషః కశ్చిన్నావసీదతి రాఘవ ॥ 25

పూజయస్వైనమేకాగ్రో దేవదేవం జగత్పతిమ్ ।
ఏతత్ త్రిగుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి ॥ 26

అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి ।
ఏవముక్త్వా తదాఽగస్త్యో జగామ చ యథాగతమ్ ॥ 27

ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకోఽభవత్తదా ।
ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్ ॥ 28

ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వా తు పరం హర్షమవాప్తవాన్ ।
త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్ ॥ 29

రావణం ప్రేక్ష్య హృష్టాత్మా యుద్ధాయ సముపాగమత్ ।
సర్వయత్నేన మహతా వధే తస్య ధృతోऽభవత్ ॥ 30

అథ రవిరవదన్ నిరీక్ష్య రామం
ముదితమనాః పరమం ప్రహృష్యమాణః ।
నిశిచరపతిసంక్షయం విదిత్వా
సురగణమధ్యగతో వచస్త్వరేతి ॥ 31

మూడు సార్లు పారాయణ చేసేటప్పుడు 1-5 శ్లోకములను ఒకసారి చదివి, 6-24 శ్లోకములను మూడుసార్లు చదివి, 25-31 ఒకసారి పారాయణ చెయ్యవలెను.

ॐ

## తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసా

**దోహా**

శ్రీ గురు చరన సరోజ రజ | నిజమను ముకురు సుధారి ।
బరనఉఁ రఘుబర బిమల జసు | జో దాయకు ఫలచారి ॥
బుద్ధిహీన తను జానికే సుమిరౌ | పవన కుమార్ ।
బల బుద్ధి బిద్యా దేహు మోహి | హరహు కలేస బికార్ ॥

**చౌపాఈ**

జయ హనుమాన జ్ఞాన గుణసాగర్ | జయ కపీస తిహుఁ లోక ఉజాగర్ ॥ 1 ॥
రామదూత అతులిత బలధామా | అంజనిపుత్ర పవనసుత నామా ॥ 2 ॥
మహాబీర బిక్రమ బజరంగీ | కుమతి నివార సుమతి కే సంగీ ॥ 3 ॥

కంచన బరన బిరాజ సుబేసా | కానన కుండల కుంచిత కేసా ॥ 4 ॥

హాథ బజ్ర ఔ ధ్వజా బిరాజై | కాంథే మూంజ జనేఊ సాజై ॥ 5॥

సంకర సువన కేసరీనందన | తేజ ప్రతాప మహా జగ బందన ॥ 6 ॥

బిద్యావాన గునీ అతి చాతుర | రామ కాజ కరిబే కో ఆతుర ॥ 7 ॥

ప్రభు చరిత్ర సునిబే కో రసియా | రామ లఖ(ష)న సీతా మన బసియా ॥ 8 ॥

సూక్ష్మరూప ధరి సియహిఁ దిఖావా | బికట రూప ధరి లంక జరావా ॥ 9 ॥

భీమ రూప ధరి అసుర సఁహారే | రామచంద్ర కే కాజ సఁవారే ॥ 10 ॥

లాయ సజీవన లఖన జియాయే | శ్రీరఘుబీర హరషి ఉర లాయే ॥ 11 ॥

రఘుపతి కీన్హీ బహుత బడాఈ | తుమ మమ ప్రియ భరతహి సమ భాఈ ॥ 12 ॥

సహస బదన తుమ్హారో జస గావైఁ | అస కహి శ్రీపతి కంఠ లగావైఁ ॥ 13 ॥

సనకాదిక బ్రహ్మాది మునీసా | నారద సారద సహిత అహీసా ॥ 14 ॥

జమ కుబేర దిగపాల జహాఁ తే | కబి కోబిద కహి సకే కహాఁ తే ॥ 15 ॥

తుమ ఉపకార సుగ్రీవహిఁ కీన్హా | రామ మిలాయ రాజ పద దీన్హా ॥ 16 ॥

తుమ్హారో మంత్ర బిభీషన మానా | లంకేస్వర భయే సబజగ జానా ॥ 17 ॥

జుగ సహస్ర జోజన పర భానూ | లీల్యో తాహి మధుర ఫల జానూ ॥ 18 ॥

ప్రభు ముద్రికా మేలి ముఖ మాహీఁ | జలధి లాంఘి గయె అచరజ నాహీ ॥ 19 ॥

దుర్గమ కాజ జగత కే జేతే | సుగమ అనుగ్రహ తుమ్హారే తేతే ॥ 20 ॥

రామ దుఆరే తుమ రఖవారే | హోత న ఆజ్ఞా బిను పైసారే ॥ 21 ॥

సబ సుఖ లహై తుమ్హారీ సరనా | తుమ రచ్ఛక కాహూ కో డరనా ॥ 22 ॥

ఆపన తేజ సమ్హారో ఆపై | తీనోఁ లోఁక హాఁక తే కాఁపై ॥ 23 ॥

భూత పిసాచ నికట నహిఁ ఆవై | మహబీర జబ నామ సునావై ॥ 24 ॥

నాసై రోగ హరై సబ పీరా | జపత నిరంతర హనుమత బీరా ॥ 25 ॥

సంకట తే హనుమాన ఛుడావై | మన క్రమ బచన ధ్యాన జో లావై ॥ 26 ॥

సబ పర రామ తపస్వీ రాజా | తిన కే కాజ సకల తుమసాజా ॥ 27 ॥

ఔర మనోరధ జో కోయి లావై | సోయి అమిత జీవన ఫల పావై ॥ 28 ॥

చారోఁ జుగ పర తాప తుమ్హారా | హై పరసిద్ధ జగత ఉజియారా ॥ 29 ॥

సాధు సంత కే తుమ రఖవారే | అసుర నికందన రామ దులారే ॥ 30 ॥

అష్ట సిద్ధి నౌ నిధి కే దాతా | అస బర దీన జానకీ మాతా ॥ 31 ॥

రామ రసాయన తుమ్హరే పాసా | సదా రహో రఘుపతి కే దాసా ॥ 32 ॥

తుమ్హరే భజన రామకో పావై | జనమ జనమ కే దుఖ బిసరావై ॥ 33 ॥

అంత కాల రఘుబర పురజాఈ | జహాఁ జన్మ హరిభక్త కహాఈ ॥ 34 ॥

ఔర దేవతా చిత్త న ధరఈ | హనుమత సేఇ సర్వ సుఖ కరఈ ॥ 35 ॥

సంకట కటై మిటై సబ పీరా | జో సుమిరై హనుమత బలబీరా ॥ 36 ॥

జై జై జై హనుమాన గొసాఈ | కృపా కరహు గురుదేవ కి నాఈఁ ॥ 37 ॥

జో సత బార పాఠ కర కోఈ | ఛూటహి బంది మహా సుఖ హోఈ ॥ 38 ॥

జో యహ పఢై హనుమాన చలీసా | హోయ సిద్ధి సాఖీ గౌరీసా ॥ 39 ॥

తులసీదాస సదా హరి చేరా | కీజై నాథ హృదయ మహఁ డేరా ॥ 40 ॥

**దోహా**

పవన తనయ సంకట హరణ  మంగళ మూరతి రూప్ ।

రామ లఖ(ష)న సీతా సహిత హృదయ బసహు సుర భూప్ ॥

ॐ

# దుర్గాసప్తశ్లోకీ

జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా ।
బలదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి ॥

దుర్గే స్మృతా హరసి భీతిమశేషజంతోః ।
స్వస్థైః స్మృతా మతిమతీవ శుభాం దదాసి ॥ 1 ॥

దారిద్ర్యదుఃఖభయహారిణి కా త్వదన్యా ।
సర్వోపకారకరణాయ సదార్ద్రచిత్తా ॥ 2 ॥

సర్వమంగలమాంగల్యే శివే సర్వార్థసాధికే ।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోఽస్తు తే ॥ 3 ॥

శరణాగత-దీనార్త-పరిత్రాణ-పరాయణే ।
సర్వస్యార్తిహరే దేవి నారాయణి నమోఽస్తు తే॥ 4 ॥

సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తిసమన్వితే ।
భయేభ్యస్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోఽస్తు తే ॥ 5 ॥

రోగానశేషానపహంసి తుష్టా రుష్టా తు కామాన్ సకలానభీష్టాన్ ॥
త్వామాశ్రితానాం న విపన్నరాణాం త్వామాశ్రితా హ్యాశ్రయతాం ప్రయాంతి ॥ 6 ॥

సర్వాబాధాప్రశమనం త్రైలోక్యస్యాఖిలేశ్వరి ।
ఏవమేవ త్వయా కార్యమస్మద్-వైరివినాశనమ్ ॥ 7 ॥

ॐ

# సంపుటీకరణము

**శ్రీమాత్రే నమః**

**సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ**

**శ్రీమాత్రే నమః**

పూజలో పైన చెప్పిన విధంగా అమ్మవారి ముందు కూర్చుని వీలైనన్ని సార్లు జపం చెయ్యండి.

[ ఈ విధంగా ఒక మంత్రాన్ని వేరొక మంత్రమును మొదలు చివర చేర్చి జపం చెయ్యడాన్ని సంపుటీకరణము అంటారు. అమ్మవారి రోగనివారణమహామంత్రమును "శ్రీమాత్రే నమః"తో సంపుటీకరణము చేస్తూ జపం చేస్తే ఎటువంటి ఆధివ్యాధులైనా తొలగిపోతాయి. ]

## సర్వం శ్రీమాతృచరణారవిందార్పణమస్తు

పూజ పూర్తియైన పిమ్మట రోజంతా ఎంత వీలైతే అంత "అచ్యుత–అనంత–గోవింద" నామ మంత్రములను గాని, అమ్మవారి సంపుటీకరణ మంత్రమును గాని జపించండి. తప్పకుండా రక్షణ లభిస్తుంది. నిరంతరజపం అద్భుతమైన ఫలితాలను ప్రసాదిస్తుంది.

సర్వే భవంతు సుఖినః । సర్వే సంతు నిరామయాః ॥
సర్వే భద్రాణి పశ్యంతు । మా కశ్చిద్ దుఃఖభాగ్ భవేత్ ॥

✡✡✡ ॐ ✡✡✡